## గంజాయి అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం...

**-గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికి ఐదేండ్ల జైలు శిక్ష**

**-ఎస్పీ అఖిల్ మహాజన్**



**బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల**

గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరు నిందుతులకు 5 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి 50,000/- రూపాయల జరిమానా విధిస్తు సిరిసిల్ల ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లా కి చెందిన వడిచెర్ల జాన్ ప్రతాప్ రెడ్డి,నాంపల్లి కి చెందిన గుమ్మడివెల్లి చంద్రశేఖర్ 2020 సంవత్సరంలో వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లి ప్రాంతంలో గంజాయి రవాణా చేస్తున్నరన్న సమాచారం మేరకు వేములవాడ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 3.5 కిలో ల గంజాయి స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినారని అన్నారు.అప్పటి వేములవాడ పట్టణ సీఐ వెంకటేష్ కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా సీఎంఎస్ ఎస్ఐ రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్ట్ కానిస్టేబుల్ మహేందర్ మరియు సీఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ లు ఎనిమిది మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మి ప్రసాద్ వాదించాగా కేసు పూర్వాపరాలు పరిశీలించించిన న్యాయమూర్తి ఇద్దరి నిందుతులకు 05 సంవత్స రాల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 50,000/- రూపాయల జరిమానా విధించారని తెలిపారు. సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని,శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని అన్నారు . పైకేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పీపీ వేముల లక్ష్మి ప్రసాద్, అప్పటి మరియు ప్రస్తుత ఇన్స్పెక్టర్ లు వెంకటేష్, వీరప్రసాద్ లు సిమ్స్ ఎస్ఐ రవీంద్రనాయుడు,కోర్టు కానిస్టేబుల్ మహేందర్, సిఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తాం..

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ, వేములవాడ**


రాజన్న భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. సోమవారం మహాశివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి రాజరాజేశ్వర దేవస్థానంలో అన్నదాన సత్రం,రాజన్న జల ప్రసాదాన్ని, అన్నదాన సత్రంలో వంట గది ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు భక్తులను వారి యోగక్షేమాలు, అన్నం కూరలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు..అనంతరం బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించారు.




## మహాశివరాత్రి జాతరకు సర్వం సిద్ధం

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**బలగం టీవీ , వేములవాడ**



రాజన్న మహా శివరాత్రి జాతర ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ లో ని ప్రభు త్వ విప్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దక్షిణ కాశీగా పేరుగాంచిన తెలంగాణ ప్రజల ఇలవేల్పు వేములవాడ రాజన్న ఆలయం ఈ నెల 25,26,27 తేదీలలో జరిగే మహా శివరాత్రి జాతర ఏర్పాట్లను పూర్తి అయ్యాయని అన్నారు .భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచన ల మేరకు కలెక్టర్, ఎస్పీ, ఆలయ అధికారులు, అన్ని శాఖల అధికారులు పలుమార్లు సమావేశం ఏర్పాటు చేసుకొని మహాశివరాత్రి జాతర వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బంది కాకుండా మెరుగైన వసతులు కల్పించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అన్నారు . రాష్ట్రం నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ఈ జాతరకు తరలి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా రాజన్న భక్తులకు శీఘ్ర దర్శనం కలిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పెద్ద ఎత్తున రాజన్న భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించు స్వామి వారి సేవలో తరించాలని కోరారు.

## ఇంటి నిర్మాణాన్ని ధ్వంసం చేసిన పంచాయతీ కార్యదర్శి

**- రెండుసార్లు పర్మిషన్ ఇచ్చారు ఈరోజు నిర్మాణాన్ని కూల్చారు**

**- ఓ పార్టీకి వతస్తు పలుకుతున్న అధికారులు**

**-బాధితులు**

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఇంటి నిర్మాణం చేసుకోవాలని పరిమిషన్ ఇచ్చి సోమవారం ఆ ఇంటి యజమానికి ఎలాంటి సమాచారం లేకుండా తన సిబ్బందితో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిని ధ్వంసం చేశారని బాధితురాలు తెలిపారు . బాధితురాలు శ్రీ రామోజీ ప్రేమలత తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని సద్దిమద్దుల హనుమాన్ టెంపుల్ ప్రక్కన నూతన ఇల్లును నిర్మించేందుకు గ్రామపంచాయతీలో పర్మిషన్ కు దరఖాస్తు చేసుకుంది. అట్టి దరఖాస్తులు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గ్రామపంచాయతీ నియమ నిబంధన ప్రకారం ఇంటిని నిర్మించుకు నేందుకు మూక పంచనామా చేసి హద్దులు చూపించి సెట్ బ్యాక్ తో ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. యజమాని గ్రామపంచాయతీ నిబంధన ప్రకారమే ఇంటి నిర్మిస్తుండగా సోమవారం రోజు ఎలాంటి నోటీసులు లేకుండా ఇంటి బేస్మెంట్ను సిబ్బందితో కూల్చివేశారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మీ ఇంటిని కూల్చి వేయడం జరుగుతుందని అడ్డుగా వస్తే జెసిబి ద్వారా మిమ్మల్ని తోసివేయడం జరుగుతుందని నానా బూతులు తిడుతూ పంచాయతీ కార్యదర్శి దౌర్జన్యం చేశాడని బాధితురాలు తెలిపింది. పంచాయతీ కార్యదర్శి తో పాటు బిల్ కలెక్టర్ నరేష్, మరో అధికారి ఓ పార్టీకి వతస్తు పలుకుతూ గ్రామపంచాయతీలో జరిగే సమాచారంతో పాటు గ్రామంలో ఏం చేయాలన్నా ఆ పార్టీ నాయకులు చేరవేస్తూ పనిచేస్తున్నాడని ఇంటి యజమాని తో పలువురు ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు సమాచారం అందుకున్న బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ దిలీప్ రావు ఇరువురితో మాట్లాడి మీకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇవ్వాలని ఇరువురికి తెలిపాడు.

## మతోన్మాద బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించండి..

**-పట్టభద్రుల ఎన్నికల్లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి సిపిఎం సంపూర్ణ మద్దతు..**

**-సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ము శం రమేష్**

**బలగం టీవీ , సిరిసిల్ల**



ఉమ్మడి నాలుగు జిల్లాలలో నలుగురు బిజెపి ఎంపీలు ఉండి,కేంద్ర బడ్జెట్లో నిధులు తీసుకురావడంలో వైఫల్యం చెందారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముశంరమేష్అన్నారు.సోమవారం సిరిసిల్ల పట్టణంలోని బీ వై నగర్లో అమృతులాల శుక్ల కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ము శం రమేష్ తెలంగాణ విభజన హామీలను ఏ ఒక్కటి బిజెపి నెరవేర్చలేదని అన్నారు.కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఈరోజు ఏం వారం ఏ గుడికి పోతారు,రేపు ఏం వారం ఏ గుడికి పోతారు అనే రెచ్చగొట్టే మాటలు మాట్లాడు తప్ప, మంత్రిగా ఉండి కూడా సైనిక్ పాఠశాల గాని, కొత్తగా నవోదయ పాఠశాలలు గాని, సిరిసిల్లకుఈఎస్ఐ హాస్పిటల్ తీసుకు రాలేదని అన్నారు.కాజీపేట రైల్వే కోచ్, గిరిజన యూనివర్సిటీ విభజన హామీలలో ఉన్నప్పటికీ ఏ ఒక్క అభివృద్ధి పని సాధించకుండా, బిజెపి కేవలం కులాల, మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తుందని అన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక కొత్త ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలనే ఊడగోడుతున్నారని అన్నారు.సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను చేస్తూ యువతను కుల,మతాల వైపు మళ్ళిస్తున్నదని అన్నారు.వ్యాపారవేత్త, అనుభవ రహితుడు అంజిరెడ్డికి టిక్కెట్ ఇచ్చి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవాలని చూస్తున్నారని, ప్రజలు గమనించి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. బిజెపిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు సిపిఎం రాజకీయ విధానం మేరకు బిజెపిని ఓడించగలిగే శక్తి, విద్య, సామాజిక సేవ అనుభవం ఉన్న వ్యక్తి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డినే అని, అందుకే సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూన్నమని, నరేందర్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ,జవ్వాజీ విమల,సిపిఎం జిల్లా కమిటీ సభ్య లు సురం పద్మ,శ్రీరాముల,రమేష్,చంద్ర. సిపిఎం నాయకులు సిరిమల్లె సత్యం జిందం కమలాకర్ బెజిగం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం

**బలగం టీవీ , బోయినిపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతుగా మండల కేంద్రంలోని పట్టభద్రుల దగ్గరికి వెళ్లి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బింరెడ్డి మహేశ్వర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ సంబ లక్ష్మీరాజం, మాజీ ఎంపిటిసి ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎనుగుల కనకయ్య. జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి జంగ%శీ% అంజయ్య, మండల కాంగ్రెస్ నాయకులు పిట్టల రమేష్, మెరుపుల మహేష్, బోయిని పరశురాం, మైపాల్ రెడ్డి, జలంధర్, నక్క శ్రీకాంత్, మల్లేశం, శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్బడి రాజిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం..

**బలగం, తంగళ్ళపల్లి**



అక్రమంగా అరెస్ట్ అయిన రైతు అబ్బడి రాజిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని జిల్లా రెడ్డి సంఘ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి అన్నారు.సోమవారం అక్రమంగాఅరెస్ట్ అయ్యి జైల్లో ఉన్న తంగళ్లపల్లి మండలం జిల్లెల్లకు చెందిన సామాన్య రైతుఅబ్బాడి రాజిరెడ్డి కుటుంబ సబ్యులను జిల్లా రెడ్డి సంఘము నాయకులు పరామర్శించినారు. అన్ని విధాలుగా రాజిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎగుమామిడి కృష్ణారెడ్డి, గుండ్ల పెల్లి నరసింహారెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు ఎడుమల భూపాల్ రెడ్డి, మండల రెడ్డి సంఘ అధ్యక్షులు వేసిరెడ్డి రామిరెడ్డి, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జిల్లా రెడ్డి సంఘ బాధ్యులు బిచ్చల రాజిరెడ్డి, కంది భాస్కర్ రెడ్డి,ప్రేమ్ సాగర్ రెడ్డి,అబ్బాటి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ గణప శివజ్యోతి, తంగళ్ళపల్లి రెడ్డి సంఘం యూత్ అధ్యక్షులు అసాని శ్రీకాంత్ రెడ్డి, గణప మదన్ రెడ్డి,మిట్టపల్లి జవహర్ రెడ్డి, సింగిరెడ్డి ముత్యంరెడ్డి, నర్రా సతీష్ రెడ్డి, కడారి నవీన్ రెడ్డి, భేంద్రం పవన్ రెడ్డి,జిల్లల రెడ్డి సంఘ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు రెడ్డి సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ఎమర్జెన్సీని తలపిస్తున్న తంగళ్ళపల్లి మండలం



## పీఓటీ చట్టం అందరికీ చుట్టం

## బీఆర్ఎస్ మండల నాయకులు

**బలగం టీవీ , తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండలం జిల్లెళ్ల గ్రామానికి చెందిన అబ్బాడి రాజిరెడ్డి రేక్కడితే గాని డొక్కాడని రైతు తాను వ్యవసాయం చేసుకుంటూ రాజకీయ పార్టీలకు దూరంగా ఉండే ఓ సామాన్య రైతు. అయితే ఆయన అరెస్టు ను నిరసిస్తూ వారి కుటుంబ సభ్యులను మండల బిఆర్ఎస్ నాయకులు పరామార్శించి మనోధైర్యం కల్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "వంశపారంగా వస్తున్న భూమి తండ్రులనుండి కాస్తులో ఉండి 2018 లో ప్రభుత్వ జీవో ప్రకారం పీ ఓ టి చట్టంలో కేవలం 30 గుంటల లావాణి పట్టాను తన పేరు పైన రెవిన్యూ అధికారులు సర్వే చేసి మార్పిడికి సంబంధించిన ఆధారాలతో పట్టా చేశారు. పట్టాను ఇప్పుడు అధికారులు అక్రమమని కేసులు పెట్టి జైలు కు పంపడం అన్యాయం. సామాన్య రైతు అబ్బాడి రాజిరెడ్డి కి పది రోజుల క్రితం గొంతు ఆపరేషన్ జరిగిందని మొరపెట్టుకున్నప్పటికీ మాట్లడలేని, తినలేని పరిస్థితులలో ఉన్నప్పటికీ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపడం ఎమర్జెన్సీని తలపిస్తుంది" అన్నారు.అధికారులకు ధైర్యం ఉంటే 2018 పి ఓ టి చట్టం ద్వారా పట్టాలు పొందిన అందరిపై కేసులు పెట్టాలని, అప్పటి అధికారులను కూడా భాద్యులు చేయాలని నాయకులు అన్నారు.తంగళ్ళపల్లి మండలంలోనే భూ మార్పులు జరగలేదని పేదలకు భూపట్టాలు లేని వారికీ రాష్ట్రమంతాట పిఓటి చట్టం ద్వారా అందరికీ సమన్యాయం జరిగిందని, పి ఓ టి చట్టం బీఆర్ఎస్ నాయకులకు చుట్టం కాదని కాంగ్రెస్ నాయకులకు కూడా ఇదే పథకం వర్తించిందని కేవలం కక్షపురిత ధోరణిలో బిఆర్ఎస్ నాయకులపై కేటీఆర్ సన్నిహితులపై మండలంలో కాంగ్రెస్ చేస్తున్న కుట్ర అని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్ల మధు తెలిపారు. బొల్లి రాంమోహన్,గజభీంకార్ రాజన్న,మాట్ల మధు,కోడూరి బాస్కర్ గౌడ్,కోడి అంతయ్య, పూసపల్లి సరస్వతీ,సతీష్ రెడ్డి,తిరుపతి రెడ్డి, చక్రపాణి, శ్రీధర్,అఫ్రోజ్ బొల్గం శ్రీనివాస్,సత్తిరెడ్డి,తిరుపతి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాద్యతలు చేపట్టిన మహాశివరాత్రి ఫెస్టివల్ కమిటీ..

**బలగం టీవీ , వేములవాడ**

ఈ నెల 25 నుండి 27 వరకు వేములవాడ రాజన్న ఆలయంలో వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా తేదీ 23 నుండి 28 వరకు జాతర విజయవంతం గా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫెస్టివల్ కమిటీని నియామకం చేసినది.ఈ నేపథ్యంలో అదివారం 29 మందితో కూడిన ఫెస్టివల్ కమిటీ సభ్యులు రాజన్న స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం చైర్మన్ గెస్ట్ హౌస్ లో ఈఓ కె.వినోద్ రెడ్డి అధ్యక్షతన సమావేశంలో జాతర కు విచ్చేయు భక్తుల సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో అనుముల చంద్రం, వడ్డేపల్లి వెంకటరమణ,కే.రాజిరెడ్డి, సి.విజయలక్ష్మి, సాగరం వెంకటస్వామి,పాత సత్యలక్ష్మీ, కూరగాయల కొమురయ్య, సంద్రగిరి శ్రీనివాస్,నాంపల్లి శ్రీనివాస్, పులి రాంబాబు, తూము సంతోష్ ,వకులాభరణం శ్రీనివాస్ ,పిల్లి కనకయ్య,సంగ స్వామి ,జగన్మోహన్ రెడ్డి , చేపూరి గంగయ్య ,చింతపటి రామస్వామి ,కాయతి నాగరాజు ,తొట్ల అంజయ్య ,ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ధర్న మల్లేశం ,ఒలిమినేని నిత్యానందరావు ,గొట్టే ప్రభాకర్ ,బుస్స దశరథం,తాటికొండ పవన్, ముప్పిడి శ్రీధర్, సుగూరి లక్ష్మి , తోట లహరి.. పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించండి..

**బలగం టీవీ , గంభీరావుపేట**



ఉమ్మడి మెదక్ - నిజామాబాద్ - అదిలాబాద్ - కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నరేందర్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలిపించాలి అని గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామం లో గ్రాడ్యుయేట్ ల ఇంటింటికి వెళ్ళి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమరాజాం, శెట్టి రవి, పాతూరి రాజిరెడ్డి, రమేష్ రెడ్డి,జక్కు రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


# బీజేపీ నాయకులు హిందుత్వత్వం పేరు మీద రెచ్చగొడుతుండ్రు..

**- కార్యకర్తలు ఎమ్మెల్సీ ఎన్నికలను ఉదాసీనంగా తీసుకోవద్దు..**

**-బండి సంజయ్ ఈ ప్రాంతానికి ఏం చేశావో చెప్పాలి..**

**- రాజన్న ఆలయానికి బండి సంజయ్ కేంద్రం నుండి ఒక్క రూపాయి తీసుకురాలే..**

**- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల**

బండి సంజయ్ వేములవాడ దేవాలయానికి ప్రసాద్ స్కీం కింద ఎన్ని నిధులు తెచ్చావు,మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలకు కేంద్రం నుండి ఇల్లు తెస్తాను అన్నావు ఏమైంది, సిరిసిల్ల ప్రాంతంలో టెక్స్టైల్ కార్మికుల కోసం ఏం చేసావో చెప్పాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. కేంద్రమంత్రి బండి సంజయ్ ని ప్రశ్నించారు. అదివారం వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం లోని శ్రీ కన్వేక్షన్ హల్ లో అర్బన్ మండల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఏఐఐసిసి కార్యదర్శి విశ్వ నాథన్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో గత 15 నెలలుగా మనం చేసిన అభివృద్ధి పనులు పట్టభద్రుల ఎన్నికల్లో మన అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ గెలిపించాలని అన్నారు.ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత తీసుకొని మండలంలో ఉన్న 800 కి పైగా ఓట్లు ఒక్కోక్కరుగా బాధ్యత తీసుకొని వాళ్ళని ప్రత్యక్షంగా కలిసి వారు కాంగ్రెస్ కి ఓటు వేపించే బాధ్యత మీది అని అన్నారు.

ఒకసారి ఓటరు కాంగ్రెస్ ను కాదని,ఓటు వేరే పార్టీకి వేస్తే, ఆది మీకు రేపు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇబ్బంది వస్తదని అన్నారు. ఇది స్థానిక సంస్థల ఎన్నికల కొరకు రిహార్సల్ అనుకోని,మీ ఊర్లో ఉన్న పట్టబద్రులు కాంగ్రెస్ వైపు తిప్పుకొని కాంగ్రెస్ కు ఓటు వేసేలా చేసే బాధ్యత స్థానిక నాయకులదని అన్నారు.

బీజేపీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తా అన్నదని,బిజెపి ఒకనాటి రాష్ట్ర అధ్యక్షుడు, ఇప్పుడు కేంద్ర మంత్రి వేములవాడకు నిధులు తీసుకొస్తా, ఒక రూపాయి తీసుకురాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ ఆలయ అభివృద్ధి,మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్య, సిరిసిల్ల చేనేత కార్మికుల సమస్య లు పరిష్కారం చేస్తున్నాదని, ఇన్ని కార్యక్రమాలు చేస్తుంటే, బీజేపీ నాయకులు హిందువుల పేరు మీద రెచ్చగొడుతున్నారని అన్నారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా కులగల చేసి చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం కంకణం కట్టుకుంటే,బీసీల్లో ముస్లింలు ఉన్నారని బిజెపి నాయకులు అంటున్నారని, ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ అయిన తర్వాత ఈబీసీ రిజర్వేషన్లు తీసుకొచ్చారని అన్నారు. ఈబీసీ రిజర్వేషన్లలో కూడా ముస్లింలు ఉంటారు, అక్కడ ఎవరైనా అంటున్నారని అన్నారు.

మోడీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలను బీసీల్లో చేర్పించా అని చెప్పారని,వాళ్ల చేస్తే ఒప్పు మనం చేస్తే తప్ప అని అన్నారు. మన గ్రామాల్లో దూదేకుల వాళ్లు ఉన్నారని,దానికి మతపరమైన అంశాలు జోడించి బీజేపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని అన్నారు.

హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిని, మొన్న రంజాన్ మీటింగ్ అయింది, 30 సంవత్సరాల నుండి రంజాన్ పండగకి ముస్లింలకి ఒక గంట ముందు ఇంటికి పంపిస్తారని,మేము 15వ తేదీ జీవో ఇస్తే ఆంధ్రప్రదేశ్ లో బిజెపి కూటమి ప్రభుత్వం కూడా 11వ తేదీ జీవో ఇచ్చిందని అన్నారు. బండి సంజయ్ ఆంధ్రప్రదేశ్లో మాట్లాడం చేతకాదని,ఇక్కడ ప్రతిదానికి మతం పేరుతో రెచ్చగొడుతున్నారని అన్నారు. మిడ్ మానేరు ముంపు బాధితుల కోసం ఒక స్కిల్ సెంటర్ ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా ఒక ఇండస్ట్రీ అయినా తీసుకొచ్చావా, అలాంటప్పుడు ఓట్లు ఎలా అడుగుతారు,ఎవరి కొరకు ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు.

కరీంనగర్ వ్యక్తిని కాదని వేరే వాళ్ల కోసం ఓటు అడుగుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు.సోమవారం కరీంనగర్ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వస్తున్నారు పట్టబద్రులంతా పాల్గొనాలని అన్నారు.నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు ఎంతో సేవ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని,ఒకే రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 1000 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ సమావేశంలో సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ నాగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మూడు తరాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**- ఘనంగా హన్మాజిపేట పాఠశాల వజ్రోత్సవం..**

**- శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**బలగం టీవీ , సిరిసిల్ల**

అదొక సరస్వతీ నిలయం..తెలుగు సాహితీ కుసుమ సుప్రసిద్ధ కవి, రచయిత జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత సి.నారాయణరెడ్డి సినారె చిన్నప్పుడు చదువుకున్న బడి వజ్రోత్సవ వేడుకలకి నిలయమైంది.ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 75 ఏళ్లగా ఆ బడిలో ఎంతో మంది సరస్వతి పుత్రులుగా మారారు.. ఎంతో ఎత్తుకు ఎదిగారు. నేడు ఎక్కడెక్కడో స్థిరపడ్డారు.. తమ పాఠశాలకు 75 ఏళ్లు నిండా యని తెలిసి వబ్రోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.

అదే రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల.. ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఆ ఆలోచననే హన్మాజిపేట ఉన్నత పాఠశాల వజ్రోత్సవాలకు నిలయమైంది. హన్మాజిపేట లో పాఠశాల 1949లో ప్రారంభమైన బడి నేడు 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహదర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. వజ్రోత్సవాల్లో మూడు నాలుగు తరాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

తాతల నుండి మనుమలు ముని మనుమలు వరకు పూర్వ విద్యార్థుల హెూదాలో ఈ వజ్రా త్సవ వేడుకలో పాల్గొనడంతో ఆదివారం ఆ బడిలో సంబరం నెలకొననుంది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకరిని ఒకరు కలుసుకొని యోగక్షేమాలు మాట్లాడుకొని పులకించి పోయారు. నాటి స్మృతులను తలచుకొని ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు.సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.